# ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో, పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల, జిల్లా, వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక :103 గురువారం 01-5-2025


# మహబూబాబాద్ ఫస్ట్
# వికారాబాద్ లాస్ట్

- టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయి
- మొత్తం 92.78 శాతం ఉత్తీర్ణత 4,629 స్కూళ్లలో వందశాతం పాస్ సబ్జెక్టుల
- వారీగా మార్కులతోపాటు గ్రేడింగ్
- పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన సిఎం రేవంత్‌రెడ్డి జూన్ 3 నుంచి
- అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఫీజు చెల్లింపు తుది గడువు మే 16



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలలో బాలికలు పై చేయి సాధించారు. ఈ ఫలితాలలో మొ త్తం ఉత్తీర్ణత 92.78 శాతం నమోదైంది. బాలికల ఉత్తీర్ణత 94.26 శాతం నమోదు కాగా, బాలుర ఉత్తీర్ణత 91.32 శాతంగా నమోదైంది. బాలికల ఉత్తీర్ణత, బాలుర కంటే 2.94 శాతం అధికంగా నమోదైం ది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇ.వి.నరసింహారెడ్డి, ఎస్ఎస్‌సి బోర్డు డైరెక్టర్ ఎ.కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇ.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది పదో తరగతిలో మొత్తం ఉత్తీర్ణత 91.31 శాతం నమోదు కాగా, ఈసారి 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. తెలంగాణ గురుకుల పాఠశాలలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ మోడల్ స్కూల్స్,ప్రైవేట్, కెజిబివి మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యిందని తెలిపారు. ఈ ఫలితాలలో పలువురు అత్యధికంగా 596 మార్కులు సాధించారు.

**రెండు పాఠశాలల్లో ఒక్క విద్యార్థీ పాస్‌కాలేదు**

రాష్ట్రంలో 4,629 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, రెండు ప్రైవేట్ స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా పాస్ కా లేదు. గురుకుల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. గురుకులాల్లో 98.79శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎయిడెడ్, ప్రభుత్వం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో రాష్ట్ర సరాసరి కన్న తక్కువ ఉత్తీర్ణత సాధించాయి. పదవ తరగతి పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు హాజరు కాగా 4, 96,374 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో రెగ్యులర్ విద్యార్థులు 4,96,374 మంది హాజరుకాగా, 4,60,519 మంది ఉ త్తీర్ణత సాధించారు. అలాగే 10,733 మంది ప్రైవేట్ విద్యార్థు లు హాజరు కాగా, 6,141 మంది ఉత్తీర్ణులయ్యారు. 2,50, 345 మంది బాలికలు పది పరీక్షలకు హాజరుకాగా, 2,46, 029 మంది ఉత్తీర్ణత సాధించగా, 2,28,608 మంది బాలురకు 2,31,911 మంది ఉత్తీర్ణులయ్యారు.

**మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు**

రాష్ట్రంలో ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సిజిపిఎ ఇచ్చే వారు. ఈసారి మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇచ్చారు. మెమోలో సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్

మిగతా 2లో



## సింహాద్రి చందనోత్సవంలో ప్రమాదం..
# తొమ్మిది మంది మృతి


- రూ.300 టికెట్ కౌంటర్ వద్ద కూలిన సిమెంట్ గోడ
- సహాయక చర్యలు నిర్వహిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం
- ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించిన హెూంమంత్రి అనిత

**విశాఖపట్నం :** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవ వేడుకల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రూ.300 టికెట్ కౌంటర్ వద్ద గాలివాన కారణంగా గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంభక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామివారి నిజరూప దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మంగళవారం అర్ధరాత్రి సింహాచలంలో భారీ వర్షం కురిసింది. సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్

మిగతా 2లో

## అమరావతి పునః ప్రారంభానికి
# ప్రధాని మోదీ శంకుస్థాపన

ఏపీ సీఎం చంద్రబాబు



2

- మే 2న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని సీఎం పిలుపు
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్న చంద్రబాబునాయుడు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్



# కోల్‌కతా హెూటల్‌లో అగ్ని ప్రమాదం.. 14 మంది సజీవ దహనం

**కోల్‌కతా :** కోల్‌కతాలోని బుర్రా బజార్‌లోని మెచ్చుపట్టి ఏరియాలోని రుతురాజ్ హెూటల్‌లో రాత్రి 8.15 గంటలకు సంభవించిన అగ్నిప్రమాదంలో 14 మంది సజీవదహనమయ్యారు. వీరిలో 11 మంది పురుషులు. కమ్ముకున్న పొగకు ఊపిరాడక పోవడం వల్లనే చాలామంది మృతి చెందారని కోల్‌కతా సిపీ మనోజ్‌కుమార్ వర్మ ప్రకటించారు. మంటలకు మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో మొదట మంటలు లేచాయి. వేగంగా నాలుగు అంతస్తుల భవనాన్ని కమ్ముకున్నాయి. మృతుల్లో ఎనిమిది మందిని ఇంతవరకు గుర్తించారు. వీరిలో ఒక మహిళ, ఇద్దరు పిల్లలు బాలుడు, బాలిక ఉన్నారు. హెూటల్‌లో ఉన్న పలువురు ప్రాణాలను రక్షించుకోడానికి హెూటల్ కిటికీలను పగులగొట్టి బయటపడేందుకు ప్రయత్నించారు. మరికొంతమంది బయటపడే దారి లేక అలాగే గదుల్లో

మిగతా 2లో

# కర్రెగుట్టల్లో త్రివర్ణం రెపరెపలు



2లో

- పూర్తిగా అధీనంలోకి తీసుకున్నభద్రతా బలగాలు మావోయిస్టులజాడ కోసం శాటిలైట్ చిత్రాలు,
- డ్రోన్ల వినియోగం బాంబుల మోతలతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ
- సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం
- ఆపరేషన్ పర్యవేక్షణకోసం రంగంలోకి ఐబి చీఫ్ 10 రోజులుగా కూంబింగ్

# కోటి నష్ట పరిహారం ఇవ్వండి..

- బాధితుల డిమాండ్‌ను పరిశీలిస్తామన్న హెూం మంత్రి



**సింహచలం :** సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను నేడు హెూంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లా డారు. బాధిత కుటుంబాలు రూ.కోటి నష్టపరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని

మిగతా 2లో

## తెలంగాణ కులగణన దేశానికి
# మోడల్: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణనకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని.. రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రం బుధవారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జనాభ లెక్కలతో పాటు కులగణన కూడా చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాహుల్ గాంధీ స్వాగతించారు. కులగణనకు నిర్ణీత సమయం తెలపాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణలో చేసిన కులగణన బ్లూప్రింట్‌గా, దేశానికి మోడల్‌గా ఉంటుందని అన్నారు. కులగణన అనేది కేవలం తొలి మెట్టు మాత్రమే అని.. ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పదేళ్ల అధికారం



2లో

- అనేది పగటి కలే ఉన్న కుర్చీ లాగకుండా చూసుకోండి రేవంత్‌రెడ్డికి నిలువెల్లా విషం
- 15 నెలల్లో ఆగని పథకం ఏదైనా ఉందా? : హరీశ్‌రావు



2

# టిజిపిఎస్‌సిపై హైకోర్టు ప్రశ్నల వర్షం

# మహబూబాబాద్ ఫస్ట్ వికారాబాద్ లాస్ట్

పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్‌తో పాటు సబ్జెక్టుల వారీగా పాసయ్యారా..? ఫెయిలయ్యారా..? పేర్కొన్నారు. సిబిఎస్ఇలో అన్ని సబ్జెక్టుల మార్కులు కూడి, మొత్తం ఎన్ని మార్కులో ఇవ్వడం లేదు. ఈసారి రాష్ట్రంలో కూడా అదేవిధానాన్ని అమలు చేశారు. మెమోల్లో బోధనేతర అంశాల్లో గ్రేడ్లు ఇచ్చారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ స్కిల్స్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరికులర్ అంశాలకు సంబంధించిన గ్రేడ్లను మెమోలో ఇచ్చారు. అలాగే వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

**మహబూబాబాద్ ఫస్ట్ .. వికారాబాద్ లాస్ట్**

టెన్త్ ఫలితాల్లో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 99.29 శాతం ఉత్తీర్ణులు కాగా అతి తక్కువగా వికారాబాద్ జిల్లాలో 73.97 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 99.09 శాతం ఉత్తీర్ణతతో సంగారెడ్డి జిల్లా రెండవ స్థానంలో, 98.81 శాతం ఉత్తీర్ణతతో జనగాం జిల్లా మూడో స్థానంలో ఉన్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు హాజరు కాగా 4,96,374 మంది ఉత్తీర్ణులయ్యారు.

**జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్టిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. ఫెయిలైన విద్యార్థుల కోసం విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంటుంది. రీ- కౌంటింగ్‌కు రూ. 500, రీ-వెరిఫికేషన్‌కు రూ. వెయ్యి ఫీజు చెల్లించాలని అన్నారు. పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లించాలి.

పరీక్షలకు హాజరైన విద్యార్థులు : 4,94,374
ఉత్తీర్ణత సాధించవారు : 4,60,519
ఉత్తీర్ణత శాతం : 92.78
పరీక్షలకు హాజరైన బాలికలు : 2,46,029
ఉత్తీర్ణత సాధించిన బాలికలు : 2,31,911
బాలికల ఉత్తీర్ణత శాతం : 94.26
పరీక్షలకు హాజరైన బాలురు : 2,50,345
ఉత్తీర్ణత సాధించిన బాలురు : 2,26,608
బాలుర ఉత్తీర్ణత శాతం : 91.32

| మీడియం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులైన విద్యార్థులు | ఉత్తీర్ణత శాతం |
| --- | --- | --- | --- |
| తెలుగు | 53,559 | 44,698 | 83.46 |
| ఇంగ్లీష్ | 4,35,138 | 4,09,068 | 94.01 |
| ఉర్దూ | 7,253 | 6,362 | 87.72 |
| ఇతర మీడియం | 424 | 391 | 92.21 |

# అమరావతి పునః ప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన: ఏపీ సీఎం చంద్రబాబు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వృధా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్లే "మా అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**

సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్తే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు.

తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

# కోల్‌కతా హెూటల్‌లో అగ్ని ప్రమాదం..14 మంది సజీవ దహనం

ఉండిపోయారు. ప్రాణాలతో బయటపడిన వారు ఈ ప్రమాదం గురించి మాట్లాడుతూ ముందుగా హెూటల్ కారిడార్లలో దట్టమైన పొగకమ్ముకుందని , ఆ తర్వాత కరెంట్ పోయిందని చెప్పారు. పది అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలను ఆర్పడానికి ప్రయత్నించాయి. నిచ్చెనల సాయంతో కొంతమందిని కిందికి తీసుకు వచ్చారు. 10 గంటల పాటు మంటలను ఆర్పడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించవలసి వచ్చింది. బుధవారం ఉదయానికి మంటలు అదుపు లోకి వచ్చాయి. తక్కువ ఛార్జితో లాడ్జింగ్ సౌకర్యం లభించే రితురాజ్ హెూటల్‌లో ప్రమాద సమయంలో 42 గదుల్లో 88 మంది అతిథులు ఉన్నారని చాలా మంది బయటకు రాలేక గదుల్లోనే ఉండిపోయారని సీనియర్ అధికారి చెప్పారు.

**మృతుల కుటుంబాలకు కేంద్రం, రాష్ట్రం చెరో రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఈ ప్రమాదంలో మృతులైన 14 మంది కుటుంబాలకు కేంద్ర , రాష్ట్రప్రభుత్వాలు చెరో రూ. 2 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాయి. అలాగే గాయపడిన వారికి రూ. 50 వేలు అందజేయనున్నట్టు తెలియజేశాయి. పిఎంఎన్‌ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయనున్నట్టు ప్రధాని కార్యాలయం వివరించింది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ సంతాపం ..**

ఈ అగ్నిప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయనున్నట్టు వెల్లడించారు. హెూటల్ భవనంలో ఈ ఘోరప్రమాదం జరగడం ఆందోళన కలిగించడమే కాక, బాధాకరమని రాష్ట్రపతి తన ఎక్స్ పోస్టు ద్వారా సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**రాత్రంతా సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ : సిఎం మమతా బెనర్జీ**

ఈ ప్రమాదంపై దర్యాప్తునకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆదేశించారు.రాత్రంతా ఈ ప్రమాదంలో సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. హెూటల్ గదుల్లో మండే సామాన్లు భద్రపరచి ఉంచడంతో మంటలు వేగంగా వ్యాపించాయని ఆరోపించారు. ప్రమాదంలో మృతుల కుటుంబాలకు సంతాపం వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా , గాయపడిన వారికి రూ. 50 వేలు అందిస్తామని ప్రకటించారు.

ఈ ప్రమాదంపై దర్యాప్తు కోసం స్పెషల్‌ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేశారు. ప్రమాదం నుంచి దాదాపు 99 మందిని రక్షించినందుకు ఫైర్‌సర్వీస్‌ను, పోలీస్ యంత్రాంగాన్ని ప్రశంసించారు. సహాయ కార్యక్రమాల్లో స్థానికులు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ విమర్శ**

నిన్న బుర్రాబజార్ హెూటల్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించగా, ఆ సమయంలోముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిఘాలో జగన్నాథ థామ్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిమగ్నమయ్యారని కేంద్ర మంత్రి , రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ విమర్శించారు. నిస్సహాయులై బాధితులు మంటల్లో చిక్కుకుని ఉంటుండగా, ముఖ్యమంత్రి తన మతపరమైన కార్యక్రమంలో నిమగ్నమయ్యారని వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి రాష్ట్ర అధికార యంత్రాంగం వైఫల్యాన్ని తెలియజేస్తుందని ఆక్షేపించారు. రాష్ట్రం లోని బీజేపీ కార్యకర్తలు ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని, బాధిత కుటుంబాలకు వ్యక్తిగతంగా సహాయపడాలని పిలుపునిచ్చారు.

**టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ సంతాపం**

టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. రాష్ట్ర అధికార యంత్రాంగం, వివిధ సంస్థల వాలంటీర్లు, బాధితులకు అన్ని విధాలా సహాయపడేందుకు , పునరావాసం కల్పించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కష్టసమయంలో బాధితులకు అండగా మనమంతా నిలబడాలని సూచించారు.

# టిజిపిఎస్‌సిపై హైకోర్టు ప్రశ్నల వర్షం

**- గ్రూప్1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం తీరుపై వివరణ కోరిన న్యాయస్థానం విచారణ నేటికి వాయిదా**

**- ఆలస్యం జరగకుండా త్వరితగతిన ముగించాల్సిన అవసరం ఉందన్న ఉన్నత న్యాయస్థానం**

**హైదరాబాద్:** రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహ ణ, మూల్యాంకన ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం బుధవారం విచార ణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యా యస్థానం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) అనుసరించిన విధానాలపై పలు కీలక ప్రశ్నలు సంధించింది.

విచారణ సందర్భంగా పి టిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, వరుస క్రమం లో హాల్ టికెట్ నంబర్లు కలిగిన కొం దరు అభ్యర్థులకు ఒకే విధమైన మా ర్కులు లభించాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా, నిబంధనల ప్రకారం ప్రొవిజనల్ మార్కుల జాబితాను నిర్ణీత సమయంలో వెల్లడించలేదని, సుమారు 20 రోజుల త ర్వాత తుది మార్కులను ప్రకటించార ని తెలిపారు. ఈ మధ్యకాలంలో అవకతవకలు జరిగి ఉండవచ్చనే అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. పిటిషనర్ల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, టిజిపిఎస్‌సి అనుసరించిన మూల్యాంకన ప్రక్రియ గురించి వివరాలు అడిగి తెలుసుకుంది. ముఖ్యంగా, తెలుగు మాధ్యమంలో పరీక్ష రాసిన అభ్యర్థుల జవాబు ప త్రాలను ఎలా మూల్యాంకనం చేశారని ప్రశ్నించింది.'తెలు గులో పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వేశారనే ఆందోళన వ్యక్తమవుతోంది. మూల్యాంకనం కోసం జవాబులకు సంబంధించి ఏదైనా 'కీ' పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాలకు వేర్వేరుగా 'కీ' ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. దీనికి టిజిపిఎస్‌సి ప్రతినిధులు స్పందిస్తూ, ఇది రాతపూర్వక పరీక్ష అయినందున మూల్యాంకనం చేసే నిపుణులకు ఎలాంటి 'కీ' పేపర్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. జవాబు పత్రాలను దిద్దిన వారంతా సంబంధిత సబ్జెక్టుల లో నిపుణులని, వారి నైపుణ్యం ఆధారంగానే మూల్యాంకనం జరిగిందని కోర్టుకు వివరించా రు. అనంతరం, ఈ గ్రూప్-1 పరీక్షలో తెలుగు మాధ్యమంలో ఎంతమంది పరీక్ష రాశారు, వా రిలో ఎంతమంది తుది ఎంపిక జాబితాలో ఉ న్నారనే వివరాలను సమర్పించాలని టిజిపిఎస్ సి హైకోర్టు ఆదేశించింది. గతంలో జరిగిన గ్రూ ప్-1 పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని కూడా అందిస్తామని కమిషన్ కోర్టుకు తెలియజేసింది. రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులు ఏళ్ల తరబడి గ్రూప్-1 నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, ఈ నేపథ్యంలో కేసు విచారణను అనవసరంగా ఆలస్యం చేయకుండా త్వరితగతిన ముగించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులకు అవకాశం..48 పర్యాటక కేంద్రాల మూసివేత



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఈ నెల 22న పర్యాటకులపై ఉగ్ర ముష్కరుల దాడి తరువాత దేశ భద్రత బలగాలు అప్రమత్తం అయ్యాయి. ముష్కరుల పట్టివేతకు బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ క్రమంలో కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కాశ్మీర్ లోయలో స్లీపర్ సెల్స్ ఏక్టివేట్ అయినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి. పహల్గాం ఉగ్ర దాడి తరువాత జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చివేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్ద ఎత్తున దాడులకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు తెలిపాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే భద్రత బలగాలకు సమాచారం ఇవ్వాలని ఆ వర్గాలు సూచించాయి. దీనితో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా కాశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 పర్యాటక కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.కాశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్, దాల్ సరస్సు ప్రాంతాలతో పాటు సున్నితమైన పలు పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించారు. 22న పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన విషయం విదితమే. ఆ ఘటనలో 26 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో వ్యక్తులు గాయపడ్డారు. దీనితో అక్కడి నుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి, ఉగ్రవాదుల కోసం భద్రత బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ప్రస్తుతం పర్యాటకులు మళ్లీ కాశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి. కాగా, పహల్గాం ఉగ్ర దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దర్యాప్తు చేస్తున్నది. ఆ ఘటనకు సంబంధించి పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా ఉగ్రవాదులను గుర్తించడానికి ఎన్ఐఎ విచారణను వేగవంతం చేసింది. అందులో భాగంగా ఉగ్ర దాడి ప్రదేశంలో సీన్ తిరిగి సృష్టిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులను, స్థానిక ప్రజలను ఎన్ఐఎ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫోటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వారు తెలిపారు.

# సింహాద్రి చందనోత్సవంలో ప్రమాదం.. తొమ్మిది మంది మృతి

పై సిమెంటు గోడ కూలిపోయింది. వెంటనే స్పందించిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్ కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# కోటి నష్ట పరిహారం ఇవ్వండి.. బాధితుల డిమాండ్‌ను పరిశీలిస్తామన్న హెూం మంత్రి

ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని తెలిపారు.అంతేకాకుండా పిల్లల్ని ప్రభుత్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని.. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అనిత హెచ్చరించారు. అలాగే ఈ దురదృష్టకర సంఘటనలో ఎనమిది మంది మరణించారని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేరు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు. గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హెూంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది? కాంట్రాక్టర్ ఎవరు? నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# కాంగ్రెస్ పదేళ్ల అధికారం అనేది పగటి కలే

సిఎం రేవంత్ రెడ్డి బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అడ్డగోలుగా రాజకీయాలు మాట్లాడారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు ఆయన కుర్చీ సక్కగ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఏ పక్క నుంచి ఎవరు వచ్చి లాక్కుంటరో చూసుకోవాలని అన్నారు. పదో తరగతి ఫలితాల విడుదలను కూడా రేవంత్‌రెడ్డి తన రాజకీయ అవసరానికి వాడుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులను ముందు పెట్టుకొని ముఖ్యమంత్రి స్థాయిని, హెూదాను దిగజార్చారని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదు అని హరీష్‌రావు అన్నారు. కళ్లలో, కడుపులో మాత్రమే కాదు నిలువెల్లా విషం నింపుకున్నారని, కడుపులో పెట్టుకున్న విషాన్ని, ఆపుకోలేక బయట కక్కిండు అంటూ ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్ పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా?**

రాష్ట్రంలో ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి సిఎం అంటున్నారని, కెసిఆర్ కిట్టు ఆగిపోలేదా..దళిత బంధు ఆగిపోలేదా..బిసి బంధు ఆగిపోలేదా%ొ% గొర్రెల పంపిణీ ఆగిపోలేదా%ొ% రెండు నెలల పింఛన్లు ఆగలేదా.. డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా.. స్కాలర్‌షిప్పులు ఆగలేదా.. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగలేదా..అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా..? అని అడిగారు. సిఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని హరీష్‌రావు ప్రకటించారు. సిఎం అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా..? రుణమాఫీ మీద పెడుదామా%ొ% రైతు బంధు మీద పెడుదామా.. బోగస్ 60 వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా..? అని ప్రశ్నించారు. దేని మీదైనా తాను చర్చకు సిద్ధం అని, ప్లేస్, టైం ఆయనే చెప్పాలంటూ సవాల్ విసిరారు. రుణమాఫీ మీద చర్చ అని ఇప్పటికే తోకముడిచారని, ఇప్పుడు కూడా అలా చేసి తప్పించుకోకుండా పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు ఆయన కుర్చీ సక్కగ ఉండేలా చూసుకోవాలని సూచించారు.

# కర్రెగుట్టల్లో త్రివర్ణం రెపరెపలు

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని మావోయిస్టుల కంచుకోటగా పేరుగాంచిన ములుగు జిల్లాకు సమీపంలో గల కర్రెగుట్టల్లో భద్రతా దళాలు జాతీయ పతాకాన్ని ఎగురవేశాయి. గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న విస్తృత ఆపరేషన్‌లో భాగంగా బలగాలు తాజాగా ఈ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. బ్లాక్‌హిల్స్‌గా పిలువబడే ఈ కొండల్లో మావోల కోసం బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే చుట్టుపక్కల అన్ని సరిహద్దు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్న దళాలు, తాజాగా కర్రెగుట్టలపై జాతీయ జెండాను ఎగురవేయడం మావోలకు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు భావిస్తున్నారు. భరించలేని 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో సైతం ఆపరేషన్‌లో పాల్గొన్న బలగాలు అలసిపోవడంతో, వారి స్థానంలోకి బ్యాకప్ బలగాలను తరలించారు. మావోయిస్టుల జాడను కనిపెట్టేందుకు భద్రతా దళాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయి. ఉపగ్రహ ఛాయాచిత్రాలతో పాటు డ్రోన్ల సహాయంతో నిరంతరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం నడిపల్లి, పూజారీ, కాంకేర్ ప్రాంతాల్లో బాంబుల శబ్దాలు వినిపించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) చీఫ్ తపన్ దేకా రంగంలోకి దిగారు. ఆయన రాయ్‌పూర్‌లో ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించి ఆపరేషన్ పురోగతిపై సమీక్షించారు. మొత్తానికి కర్రెగుట్టలపై జాతీయ జెండా ఎగురవేయడం భద్రతా దళాలకు ము ఖ్యమైన విజయంగా అభివర్ణిస్తున్నారు.

## పహల్గాం దాడికి ముందు మరో పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదుల రెక్కీ?

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి మరొక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. దాడి జరిగిన బైసరన్ లోయకు కొన్ని రోజుల ముందు సమీపంలోని మరొక పర్యాటక ప్రాంతమైన బేతాబ్ వ్యాలీలో ఒక పర్యాటకుడు తీసిన వీడియోలో ఇద్దరు అనుమానిత వ్యక్తులు కనిపించడం కలకలం రేపుతోంది. వారు బైసరన్ దాడి నిందితుల ఊహాచిత్రాలతో సరిపోలుతున్నట్లు గుర్తించడంతో, ఉగ్రవాదులు దాడికి ముందు కీలక పర్యాటక ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి ఉండవచ్చుననే అనుమానాలు బలపడుతున్నాయి. ఈ కీలక వీడియో క్లిప్‌ను పర్యాటకుడు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు అందజేశారు. పుణెలో స్థిరపడిన మలయాళీ సామాజిక కార్యకర్త శ్రేజిత్ రమేశన్ ఈ నెలలో తన కుటుంబంతో కలసి కాశ్మీర్ పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో ఈ నెల 18న భార్య, ఇద్దరు కుమార్తెలతో కలసి పహల్గాంకు సుమారు 7.5 కిలోమీటర్ల దూరంలోని బేతాబ్ వ్యాలీని ఆయన సందర్శించారు. అక్కడ తన పిల్లలతో సరదాగా గడుపుతున్న దృశ్యాలను వీడియో తీశారు. అనంతరం వారి కుటుంబం శ్రీనగర్, గుల్మార్గ్‌లలో పర్యటించి తిరుగు ప్రయాణం అయ్యారు.అయితే, 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ దాడి గురించి తెలుసుకున్న రమేశన్ బంధువులు, స్నేహితులు ఆయన క్షేమ సమాచారం కోసం ఫోన్లు చేశారు. అదే సమయంలో దాడికి పాల్పడిన నిందితుల ఊహాచిత్రాలను అధికారులు విడుదల చేశారు. ఆ చిత్రాలను చూసిన రమేశన్‌కు అనుమానం కలిగింది. వెంటనే తన కాశ్మీర్ పర్యటనలో తీసిన వీడియోలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో బేతాబ్ వ్యాలీలో తీసిన వీడియోలో కనిపించిన ఇద్దరు వ్యక్తులు విడుదల అయిన ఊహాచిత్రాల్లోని వారితో పోలి ఉన్నట్లు ఆయన గుర్తించారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

గురువారం 01 మే 2025

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,అసెంబ్లీ టైగర్,యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ లోగో ను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రకుమార్

### నేటి తరానికి ఓంకార్ ఆదర్శం-జస్టిస్ చంద్రకుమార్



**మియాపూర్. ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో, చట్టసభ శాసనసభ లో ఓంకార్ గారి పాత్ర నేటి రాజకీయాల్లో అందరికీ ఆదర్శం అని రిటైర్డ్ హైకోర్టు జడ్జి శ్రీ చంద్ర కుమార్ గారు అన్నారు. ది:-30-4-2025 రోజున ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి లో ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ లోగో ను జస్టిస్ శ్రీ చంద్ర కుమార్ గారు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె మల్లేష్, తుడుం అనిల్ కుమార్,పల్లె మురళి,ఎ.కిష్టయ్య, కర్ర దానయ్య గార్లతో కలిసి ఆవిష్కరణ చేశారు. రాజకీయాలను సేవ గా భావించి ప్రజల కోసం అహోరాత్రులు పోరాడిన నేత అని, శాసనసభ లో ఓంకార్ గారు అనేక ప్రజా సమస్యలపై ముందు తాను అధ్యయనం చేసి ఆ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడె వారిని, అవసరం అయితే వాయిదా తీర్మానాలు పెట్టే వారు అని ఓంకార్ గారు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పే పరిస్థితి ఉండేది కాదు అని, ఓంకార్ గారు అసెంబ్లీ లో సకల వర్గాల సంక్షేమం కోసం యావత్ రాష్ట్ర ప్రజలందరి సమస్యలపై పోరాడిన నాయకులు అని అలాంటి నాయకుని శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహణ నేటి తరానికి స్ఫూర్తి ఇస్తుంది అని, ఓంకార్ గారు నిర్మాణం చేసిన ప్రజా పోరాటాల మార్గం లో వేగవంతమైన మరిన్ని ప్రజా పోరాటాల నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యంసిపిఐ ( యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గారు మాట్లాడుతూ.. అసెంబ్లీలోనే కాకుండా.కామ్రేడ్ ఓంకార్ గారు భూమి,భుక్తి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం చట్ట సభల వెలుపల కూడా అనేక సమరశీల ప్రజా పోరాటాలు నిర్మాణం చేశారు అని పార్లమెంటు - పార్లమెంటేతర ఉద్యమాలు ఎలా నిర్మాణం చేయవచ్చో ఆచరించి నిర్మాణం చేసి చూపిన పీడిత జన నేత కామ్రేడ్ ఓంకార్ గారు అని ఆ మహోన్నత నేత శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ మే 12 న వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి సంస్మరణ కోసం ఆసియా ఖండంలో లోనె అతి పెద్ద స్తూపం వద్ద ప్రారంభ సభ ఉంటుంది అని ఈ సభకు కవులు, కళాకారులు, వామపక్ష కమ్యూనిస్టు పార్టీ ల రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు అని దీన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు.






**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30** గన్నేరువరం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో బాల బాలికలు 52 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయగా 52 మంది ఉత్తీర్ణులైనారు. ఫలితాల్లో బాలికలది పైచేయిగా నిలిచింది. ఫస్ట్ క్లాస్ కవ్వంపల్లి వందన 543, సెకండ్ క్లాస్ పాలెపు అభినయ 540 ఈ సందర్భంగా పిల్లలు మాట్లాడుతూ మేము ఈ విజయం సాధించినందుకు చాలా ఆనంద పడుతున్నాము మాకు చదువు చెప్పిన టీచర్స్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము ముఖ్యంగా మా ఎంఈఓ హెచ్ఎం రామయ్య ప్రత్యేక క్లాసులు పెట్టించి మరి మమ్మల్ని చదివించారు. వారి సేవలను మరచిపోలేము వారు మా స్కూల్ కి హెచ్ఎం గా రావడం మాకు గర్వంగా ఉంది. అలాగే టీచర్స్ అందరూ మాకు ఎంతో శ్రద్ధ వహించి చదువు చెప్పారు. మా ఈ విజయం మా టీచర్స్ కి అంకితం చేస్తున్నాము అని కొనియాడారు.

## జగపల్లి లో పౌర హక్కుల దినోత్సవం వేడుకలు



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.ఏప్రిల్30** గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామములోని Sc కాలని లో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. అంటరానితనం నిర్మూలన, మరియు హోటల్ లో రెండు గ్లాసుల విధానం ఏమైన అవలంభించుచున్నారా, దేవాలయ ప్రవేశ విషయములో గ్రామములో కుల వివక్షత ఏమైన జరుగుతుందా అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు, ఇటువంటి విదానాలు ఏమైన గ్రామములో ఎదురైనచో వెంటనే అధికారులకు సమాచారం తెలిపినచో అట్టి వాటినీ అప్పటికప్పుడే నిర్మూలించడం ఇటువంటి భవిష్యత్తులో జరుగ కుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ప్రజలకు చట్టంపై అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో చట్ట పరిధిలో గల అంశాలను తెలియపరచినారు... ఈ కార్యక్రమంలో ri రఘు, పోలీస్ సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# గుడిసె వాసులను పరామర్శించిన ఆర్డీఓ ఎమ్మార్వో



**అబ్దుల్లాపూర్మెట్. ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల ప్రమాదానికి గురైన గుడిసెలను ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని...అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో %జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి.. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్.. సిపిఐ పార్టీ నాయకులు := పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, కాటి అరుణ, సుజాత, వినోద్ నాయక్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభలో అధికార కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై. ఘాటుగా బదులిచ్చిన మల్లు రవి

### బీఆర్ఎస్ రజతోత్సవ సభలో అధికార కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై. ఘాటుగా బదులిచ్చిన మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ు సభ్యులు డాక్టర్ మల్లు రవి



**నాగర్ కర్నూల్. ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30**నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కుచ్చుకుల రాజేష్ రెడ్డి ధీటుగా బదులిచ్చారు.ఈరోజు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మీడియా తో మాట్లాడుతూ ఏప్రిల్ 27 నాడు జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని, చూసి ఓర్వలేకకేసీఆర్ మాట్లాడిన విధానం చూస్తేనే సభ పసలేని సభ అయిందని అని అర్థమయిందన్నారు.కేసీఆర్ చెప్పిన మాటలకు ఎవరు కూడా రెస్పాన్స్ కాకపోవడం దీనికి నిదర్శమని,వాహనాలు పెట్టీ,డబ్బులు ఇవ్వడం వలన సమావేశానికి వచ్చారు తప్ప కేసీఆర్ కోసం రాలేదన్నారు.కాంగ్రెస్ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రగతి భవన్ ముందు కంచె తీసేసిప్రజాపాలనను మొదలు పెట్టారు.కానీ కేసీఆర్ తన పాలన ఆసాంతం నియంతృత్వ ధోరణితో ప్రవర్తించారని,సెక్రటేరియట్ కు రాకుండా ఫామ్ హౌస్ నుంచే పరిపాలన చేశారు.చీఫ్ సెక్రటరీ, డీజీపీ,ఇతర ఉన్నతాధికారులను సైతం ఫామ్ హౌస్, ప్రగతి భవన్ లకు పిలిపించాడు. మా ముఖ్యమంత్రి సొంత ఇంట్లోనే ఉంటూ నిరంతరం సెక్రటేరియట్ కు వస్తూ పాలన సాగిస్తున్నారు.మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు సైతం ఎల్లవేళలా సచివాలయంలో మంత్రులకు అందుబాటులో ఉంటున్నారు.మా ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి అడ్డంకులు లేకుండా సెక్రటేరియట్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించకుంటున్నారని వారు అన్నారు.కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేయలేదని,రైతు బంధు ఇవ్వలేదని అన్నారు కానీ ప్రజలెవరూ దానికి రెస్పాన్ ఇవ్వలేదన్నారు.

అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇల్లు కట్టించే కార్యక్రమం చేపట్టామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ మా ప్రభుత్వం ఇస్తుందని అంతేకాకుండా 12,000రూపాయలు రైతు భరోసా ఇస్తున్నామని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ ఫథకాలు గడపగడపకు చేరుతున్నాయని, వాటితో ప్రజలకు సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు.కేసీఆర్ అన్నీ అబద్ధపు మాటలు చెప్పారని,తన పాలనలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అన్యాయం చేశారన్నారు.కేజీ టు పీజీ అన్నారు అందరికీ ఉద్యోగాలన్నారు కానీ కేసీఆర్ చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు.కేసీఆర్ కుటుంబంలో కొడుకు వర్కింగ్ ప్రెసిడెంట్ ,గతంలో అల్లుడు మంత్రి,కూతురు ఎమ్మెల్సీ,ఇంకొకరు ఎంపీ ఇలా వారి కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలొచ్చాయన్నారు.

దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబం గురించి మాట్లాడే స్థాయి కేసీఆర్‌ది కాదన్నారు. కాంగ్రెస్ వల్లే కేసీఆర్ కుటుంబం ఈ స్థాయిలో ఉందని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వటం వల్లనే కేసీఆర్ కుటుంబం నేడు కాస్ట్లీ కార్లలో తిరుగుతుందని ఆరోపించారు. కేసీఆర్ దరిద్రపు, దుష్టపాలన గురించి ప్రజలు మరిచిపోయారని అనుకున్నారేమో కానీ ఎప్పటికీ మర్చిపోరని డాక్టర్ మల్లు రవి డాక్టర్ రాజేష్ రెడ్డిలి హెచ్చరించారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఫోర్త్ క్లాస్ నుంచి స్టార్ట్ అవుతాయని 2500 మంది పిల్లలు చదువుకుంటారని కుల మతం ప్రాంతం ఏమీ లేకుండా పిల్లలకు మరి భవిష్యత్తు మీద నమ్మకం కలిగే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనిచేస్తాయని తెలిపారునాగర్ కర్నూల్ పార్లమెంటుకు రెండు నేషనల్ హైవేలు కూడా వస్తాయని తెలపడం జరిగింది దీంతోపాటు పార్లమెంటులో క్వశ్చన్ నెంబర్లు నేను నాగర్ కర్నూల్ కు రైల్వే లైన్ గురించి మాట్లాడటం జరుగుతుంది నాగర్ కర్నూల్ కు రైల్వే లైన్ రావడం నాగర్కర్నూల్ పార్లమెంటు ప్రజలకు చిరకాల కోరిక అని తెలిపారు నాగర్ కర్నూల్ రైల్వే లైన్ కు సర్వేలు పూర్తి అయినయి అని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు నాగర్ కర్నూల్ పార్లమెంటుకు నిరుద్యోగుల కోసం లోన్ మేళాలు, నిర్వహించడం రుణాలు తీయడం జరుగుతుంది, మరి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను నాగర్ కర్నూల్ జిల్లాకు మరియు వనపర్తి జిల్లాకు గద్వాల జిల్లాకు మంజూరైనాయి త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు మరియు మైనార్టీ వా రికీ కూడా కుట్టుమిషన్లు ఇప్పియడం జరుగుతా ఉంది నిరుద్యోగుల కొరకు ఉద్యోగం మేళాలు నిర్వహించి వారికి ఉద్యోగాలు కూడా కల్పించిన అది నిరంతర పప్రక్రియనాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో 6 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరైనవి తెలిపారు మీడియా మిత్రులు వారి సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు 1) రైల్వే ప్రయాణాలలో 50% ప్రయాణ చార్జీల గురించి 2 టోల్గేట్ గురించి వారికి తెలిపారు వారు పార్లమెంటులో నేను మాట్లాడతానని వారికి హామీ ఇవ్వడం జరిగింది, కవులు కళాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి హబీబ్, నాగర్ కర్నూల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటయ్య,, మాజీ కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు ఎండి నిజం నాగర్ కర్నూల్ పార్లమెంట్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ తైలీ శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# బీసిలకు రాజ్యాధికారం ఎప్పుడు?




**శేరిలింగంపల్లి ఈరోజు తెలంగాణ ఏప్రిల్ 30**అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన. అఖిల భారత బీసీ సేన బహుజనుల ముచ్చట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా 33 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది అన్ని కులాల బహుజన నాయకులు పాల్గొనడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ గారు ప్రజా గాయకుడు గద్దర్ తనయుడు సూర్యం అన్నగారు మరియు ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, కటారి అంజయ్య యాదవ్, బహుజన నాయకులు అందెల కుమార్ యాదవ్ మొర్రి లింగం అంజయ్య యాదవ్ సుధాకర్ యాదవ్ బహుజన కళాకారుడు గణేష్ పాటల రచయిత అశోక్ అన్నగారు BC,SC,ST మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత బిసి సేన ఆధ్వర్యంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించడానికి ముందుకు కొనసాగుతామని ఈ బహుజన రాజ్యంలో కుల మతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూస్తూ అన్ని కులాల నుండి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం, గుర్తింపు లేని కొన్ని జాతి జాతులను సమాజంలో మేలు కొలుపుతాము, అఖిల భారత బీసీ సేన ఆధ్వర్యంలో బీసీల బహుజనుల రాజ్యాన్ని సాధిస్తామని పేర్కొనడం జరిగింది

## నేటికీ పాలమూరు రైతన్నకు అందని సాగునీరు...

**పచ్చని పంటలు కానరాకపాయే...!**

**జాలువారని బీడు భూములు.. బీటలుగా మారే...**

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు**

**మహబూబ్‌నగర్,...**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 ఈరోజు తెలంగాణ , కే,బి రాజు,**రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సాగునీరందించే ప్రాజెక్టుపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కరివెన వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించారు. దీనికి 2015, జూన్ 11న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శంకుస్థాపన చేశాడు.జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణానది నుంచి 70 టీఎంసీల వరద నీటిని ఎత్తిపోయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు, రంగారెడ్డి జిల్లాలో 2.7 లక్షల ఎకరాలకు, నల్లగొండ జిల్లాలో 0.3 లక్షల ఎకరాలకు సాగునీరందనున్నది. 2023 సెప్టెంబరు 16న నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి, జాతికి అంకితం చేశాడు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు...

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు
ఇండియాలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు స్థానం
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు
ప్రదేశం
తెలంగాణ, భారతదేశం
అక్షాంశ,రేఖాంశాలు
15ఀ5749%చీ 78ఀ847జు
%ఆవశ్యకత
నీటిపారుదల, విద్యుత్, రవాణా
స్థితిజి
పూర్తయింది,ప్రారంభించబడింది
నిర్మాణం ప్రారంభం
2015
ప్రారంభ తేదీ
2023 సెప్టెంబరు 16
నిర్మాణ వ్యయం
35,000 కోట్లు
నిర్వాహకులుజి
తెలంగాణ నీటిపారుదల శాఖ
ఆనకట్ట - స్రావణ మార్గాలు
నిర్మించిన జలవనరు
కృష్ణానది స్రావణమార్గ రకం
చూట్ స్పిల్‌వే
ప్రాజెక్టు వివరాలు ఇలా ఉన్నాయి

హైదరాబాదు నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరు, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నాగర్‌కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం లోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుండి నీటిని తోడి, రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలం, లక్ష్మీదేవిపల్లి వరకూ పంపిస్తారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు 1.5 టి.ఎమ్‌సి చొప్పున మొత్తం 90 టిఎమ్‌సి నీటిని ఎత్తిపోయాలనేది ప్రాజెక్టు లక్ష్యం.సముద్ర మట్టం నుండి 269.735 మీ. ఎత్తున ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 5 అంచెల్లో ఎత్తిపోసి 670 మీ. ఎత్తున ఉన్న లక్ష్మీదేవిపల్లి జలాశయానికి నీటిని చేరుస్తారు. ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5 లిఫ్టులు, 6 జలాశయాలూ నిర్మిస్తారు.

రూ. 35,200 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టుకు 2015 జూన్ 10 న తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మిస్తారు. మొదటి దశలో - మొత్తం నీటిని తరలించడానికి పంపుహౌసులు, జలాశయాలు, పైపులైన్లు, కాలువలు, సొరంగాలు నిర్మించి, తాగునీటి అవసరాలూ, పారిశ్రామిక అవసరాలూ తీర్చేందుకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తారు. రెండవదశలో సాగునీటిని అందించేందుకు అవసరమైన కాలువలు ఇతర సదుపాయాలను నిర్మిస్తారు.

**పర్యావరణ అనుమతులు**

ఈ పథకానికి సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం చాలాకాలంపాటు ప్రయత్నాలు చేసింది. ఈఏసీ సభ్యులు రకరకాల సందేహాల కారణంగా అనుమతుల్ని వాయిదా వేస్తూ వచ్చారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను తిరస్కరించిన ఈఏసీ, ప్రాజెక్టు ప్రతిపాదనలను పక్కన పెట్టింది. అప్పుడు ఈఏసీ కోరిన విధంగా సమగ్రంగా ప్రాజెక్టు వివరాలను సమర్పించడంతోపాటు ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను తెలియపరుస్తూ, పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

2023, జూన్ 27న నిర్వహించిన ఈఏసీ 48వ సమావేశంలోనే పాలమూరు ప్రాజెక్టు ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. అయినప్పటికీ ఈఏసీ సభ్యులు పలు అంశాలపై పూర్తి వివరాలను ఇవ్వాలని కోరుతూ అనుమతుల మంజూరును పెండింగ్‌లో పెట్టారు. 2023, జూన్ 24న నిర్వహించిన 49వ ఈఏసీలో మరోసారి ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ వాదనలు వినిపించడంతోపాటు పర్యావరణ ప్రభావానికి సంబంధించిన నివేదికలను ఈఏసీకి అందజేశారు. అందులో రెండో దశ అనుమతులు తీసుకోకుండా పనులు చేయడం వల్ల పర్యావరణానికి 153.69 కోట్ల రూపాయలు నష్టం జరిగినట్లు, అందుకు నష్ట నివారణ ప్రణాళికతోపాటు సహజ వనరుల పెంపుదల ప్రణాళికల వివరాలును ప్రభుత్వం తెలిపింది. ఆ నివేదికతో ఏకీభవించిన ఈఏసీ, 153.70 కోట్ల రూపాయల బ్యాంకు గ్యారెంటీని జమచేయడంతోపాటు రూ.106 కోట్ల మేర పెనాల్టీని కట్టాలని షరతులు విధిస్తూ, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రానికి సిఫారసు చేసినట్టు 2023, ఆగస్టు 10న విడుదల చేసిన 49వ ఈఏసీ మినట్స్ లో వెల్లడించింది.

**డ్రైరన్**

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 2023 సెప్టెంబరు 3న నార్లాపూర్ పంప్ హౌస్ వద్ద చేపట్టిన మొదటి పంపు డ్రైరన్ విజయవంతమైంది. తొమ్మిది మోటర్లలో మొదటి మోటర్ డ్రైరన్‌ను ఇంజినీర్లు సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, ఈఎన్‌సీ మురళీధర్ రావు దగ్గరుండి పర్యవేక్షించారు. మరికొద్దిరోజుల్లో ఒక పంపు ద్వారా నీళ్లను ఎత్తిపోసే ప్రక్రియ ప్రారంభించి, నిబంధనల ప్రకారం ముందుగా నార్లాపూర్ రిజర్వాయర్‌ను నింపుతారు. 2023 సెప్టెంబరు 16న నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ కంప్యూటర్ ద్వారా స్విచ్ ఆన్ చేసి, జలాల ఎత్తిపోతలను ప్రారంభించాడు. నార్లాపూర్ రిజర్వాయర్ డెలివరీ సిస్టర్న్ నుంచి అంజనగిరి రిజర్వాయర్‌లోకి వదిలిన కృష్ణమ్మ జలాలకు కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు కె.కేశవరావు, పి.రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డి, జి. రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్ లతోపాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ల ఛైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జలాశయాలు, వాటి సామర్థ్యాలు గుట్టలను కలుపుతూ మట్టి కట్టలతో నాడు కాకతీయులు చెరువులను నిర్మించినట్లుగా తెలంగాణ ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ జలాశయాలను నిర్మించింది. ఆయా జలాశమాలకు స్థానికంగా గుట్టలపై కొలువైన దేవుళ్ళ పేర్లు పెట్టబడ్డాయి.

# మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం



**శేర్లింగంపల్లి ఎన్టీఆర్ నగర్. ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని. ఎన్టీఆర్ నగర్. సోఫా కాలనీ. 5వ మహాసభ. కే లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా సిపిఐ రామకృష్ణ నియోజకవర్గ కార్యదర్శి. రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్. పాల్గొని మాట్లాడుతూ. ఎన్టీఆర్ నగర్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని. ఇప్పటికీ రోడ్లు డ్రైనేజీ. నిరుపేదలకు రేషన్ కార్డులు. డబల్ బెడ్రూంలో ఇవ్వలేదని ప్రభుత్వాన్ని. ప్రశ్నించారు. ఎన్టీఆర్ నగర్ సోఫా కాలనీ. మౌలిక వసతులు కల్పించడంలో. అలసత్యం చేస్తే. ప్రజా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. తుపాకుల రాములు.

పరమేష్.. తదితరులు పాల్గొన్నారు ఎన్టీఆర్ నగర్. సోఫా కాలనీ నూతన కమిటీ రామకృష్ణ ప్రకటించారు ఎన్టీఆర్ నగర్. నూతన కార్యదర్శిగా కే లక్ష్మమ్మ. సహాయ కార్యదర్శిగా. కవిత.

సోఫా కాలనీ కార్యదర్శిగా. బాలకృష్ణ. సహాయ. కార్యదర్శిగా మన్నెమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ప్రపంచ కార్మికులారా నేడే మేడే...

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.సిపిఐ రామకృష్ణ

**8 గంటల పని దినాలు 12:00 చేశారు...**

**చట్టాలు చుట్టాలేనా...?**

**వికీడేటా పోటీలో చేరండి 27 దేశాలు**

**ప్రాంతాలలో భౌగోళికంగా ఉన్న అంశాలను**

**మెరుగుపరచడంలో సహాయపడండి!**

**నన్ను సమన్వయం చేసుకోండి, మే 2025**

**అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 ఈరోజు తెలంగాణ ప్రతినిధి.** ఈ వ్యాసం కార్మిక సెలవుదినం గురించి. సాంప్రదాయ వసంత సెలవుదినం కోసం, మే డే చూడండి . ఇతర కార్మిక సంబంధిత సెలవుల కోసం, కార్మిక దినోత్సవం (అయోమయ నివృత్తి) చూడండి .అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం , కొన్ని దేశాలలో కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు, తరచుగా మే దినోత్సవం అని పిలుస్తారు , అనేది అంతర్జాతీయ కార్మిక ఉద్యమం ద్వారా ప్రోత్సహించబడిన కార్మికులు,శ్రామిక వర్గాల వేడుక ప్రతి సంవత్సరం మే 1, లేదా మే నెలలో మొదటి సోమవారం జరుగుతుంది.

**అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం....**

ఆస్ట్రియాలో 2013 అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ ప్రదర్శన
అధికారిక పేరు
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం
ఇలా కూడా పిలుస్తారు
కార్మిక దినోత్సవం మే దినోత్సవం
వేడుకలుజి
దేశాన్ని బట్టి వివిధబీ ఎక్కువగా కవాతులు , కవాతులు , బార్బెక్యూలు
తేదీజి
మే 1, లేదా మే నెలలో మొదటి సోమవారం
ఫ్రీక్వెన్సీజి
వార్షికజి
మొదటిసారిజి
1 మే 1889
135 సంవత్సరాలు, 364 రోజులు
సంబంధించినది
కార్మిక దినోత్సవం (యునైటెడ్ స్టేట్స్)కార్మిక దినోత్సవం (కెనడా)కార్మిక థాంక్స్ గివింగ్ డే (జపాన్)

సాంప్రదాయకంగా, మే 1 అనేది యూరోపియన్ వసంత ఉత్సవం మే డే . 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ వర్కర్స్ కాంగ్రెస్ కార్మిక, సోషలిస్ట్ మార్క్సిస్ట్ పార్టీల కోసం రెండవ అంతర్జాతీయాన్ని స్థాపించింది. ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికవర్గ డిమాండ్లకు మద్దతుగా "గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన" కోసం ఇది ఒక తీర్మానాన్ని ఆమోదించింది . 1886 మే 1న ప్రారంభమై మే 4న హేమార్కెట్ వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఈ తేదీని ఎంచుకుంది . ఈ ప్రదర్శన తరువాత వార్షిక కార్యక్రమంగా మారింది. రెండవ అంతర్జాతీయ 1904 ఆరవ సమావేశం, ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క తరగతి డిమాండ్ల కోసం సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ప్రదర్శన ఇవ్వాలని " పిలుపునిచ్చింది.

మే 1వ తేదీ లేదా మే నెలలో మొదటి సోమవారం, అనేక దేశాలలో జాతీయ ప్రభుత్వ సెలవుదినం , చాలా సందర్భాలలో దీనిని "అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం" లేదా ఇలాంటి పేరుతో పిలుస్తారు. కొన్ని దేశాలు యునైటెడ్ స్టేట్స్ కెనడా వంటి వాటికి ముఖ్యమైన ఇతర తేదీలలో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటాయి, ఇవి సెప్టెంబర్ మొదటి సోమవారం కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటాయి . 1955లో, కాథలిక్ చర్చి మే 1వ తేదీని " సెయింట్ జోసెఫ్ ది వర్కర్" కి అంకితం చేసింది . సెయింట్ జోసెఫ్ కార్మికులు చేతివృత్తుల వారికి పోషకుడు

**మూలం**

18వ శతాబ్దం చివరి నుండి కొన్ని యూరోపియన్ దేశాలలో కార్మిక వేడుకల రోజులు ఉన్నాయి,కొన్నిసార్లు జనవరి 20న (ఫ్రాన్స్, 1793),%రి%కొన్నిసార్లు జూన్ 5న (ఫ్రాన్స్, 1867

1856 ఏప్రిల్ 21న, విక్టోరియాలోని ఆస్ట్రేలియన్ రాతి పనివారు ఎనిమిది గంటల పని దిన ఉద్యమంలో భాగంగా సామూహిక సమ్మెను చేపట్టారు, ఇది వార్షిక స్మారక చిహ్నంగా మారింది, అమెరికన్ కార్మికులు తమ మొదటి సమ్మెను కలిగి ఉండటానికి ప్రేరణనిచ్చింది. 1886 హేమార్కెట్ వ్యవహారాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి మే 1ని అంతర్జాతీయ కార్మికుల దినోత్సవంగా ఎంపిక చేశారు,ఆ సంవత్సరం మే 1న ప్రారంభమై, ఎనిమిది గంటల పని దినం కోసం సార్వత్రిక సమ్మె జరిగింది. మే 4న, గుర్తు తెలియని వ్యక్తి బాంబు విసిరినప్పుడు, సమ్మెకు మద్దతుగా ఒక ప్రజా సమావేశాన్ని చెదరగొట్టడానికి పోలీసులు చర్య తీసుకున్నారు. పోలీసులు కార్మికులపై కాల్పులు జరపడం ద్వారా స్పందించారు. ఈ సంఘటనలో ఏడుగురు పోలీసు అధికారులు కనీసం నలుగురు పౌరులు మరణించారుబీ అరవై మంది పోలీసు అధికారులు గాయపడ్డారు, అలాగే నూట పదిహేను మంది పౌరులు. వందలాది మంది కార్మిక నాయకులు సానుభూతిపరులు తరువాత చుట్టుముట్టబడ్డారు మరియు న్యాయం యొక్క గర్భస్రావంగా భావించిన విచారణ తర్వాత నలుగురిని ఉరితీశారు, మరుసటి రోజు మే 5న, విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో , రాష్ట్ర మిలీషియా సమ్మె చేస్తున్న వారిపై కాల్పులు జరిపింది, ఏడుగురు మృతి చెందారు, వారిలో ఒక పాఠశాల విద్యార్థి మరియు అతని యార్డ్‌లో కోళ్లకు ఆహారం పెడుతున్న వ్యక్తి ఉన్నారు. 1889లో, రెండవ అంతర్జాతీయ సమావేశం పారిస్‌లో జరిగింది , రేమండ్ లావిగ్నే చేసిన ప్రతిపాదన ప్రకారం, 1890 చికాగో నిరసనల వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ ప్రదర్శనలకు పిలుపునిచ్చింది. 1 మే 1890న, యునైటెడ్ స్టేట్స్ యూరప్‌లోని చాలా దేశాలలో ప్రదర్శనలు జరిగాయి. చిలీ పెరూలో కూడా ప్రదర్శనలు జరిగాయి. 1891లో జరిగిన అంతర్జాతీయ రెండవ కాంగ్రెస్‌లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని వార్షిక కార్యక్రమంగా అధికారికంగా గుర్తించారు. తదనంతరం, 1894 మే దినోత్సవ అల్లర్లు జరిగాయి. ఆమ్స్టర్డామ్‌లోని అంతర్జాతీయ సోషలిస్ట్ కాంగ్రెస్ 1904 "8 గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క తరగతి డిమాండ్ల కోసం సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన శక్తివంతంగా ప్రదర్శించాలని" పిలుపునిచ్చింది,కార్మికులకు హాని జరగకుండా సాధ్యమైన చోట, మే 1న అన్ని దేశాలలోని శ్రామికవర్గ సంస్థలు పనిని నిలిపివేయడం తప్పనిసరి" అని కాంగ్రెస్ చేసింది, యునైటెడ్ స్టేట్స్ కెనడాలో, లేబర్ లేదా లేబర్ డే అని పిలువబడే సెప్టెంబర్ సెలవుదినాన్ని మొదట 1880లలో ప్రతిపాదించారు. 1882లో, మెషినిస్ట్ అయిన మాథ్యూ మాగ్వైర్ , న్యూయార్క్ సెంట్రల్ లేబర్ యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పుడు సెప్టెంబర్ మొదటి సోమవారం కార్మిక దినోత్సవ సెలవుదినాన్ని ప్రతిపాదించాడు, కెనడాలోని టొరంటోలో జరిగిన వార్షిక కార్మిక ఉత్సవాన్ని చూసిన తర్వాత , మే 1882లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్‌కు చెందిన పీటర్ జె. మెక్‌గైర్ దీనిని మొదట ప్రతిపాదించారని మరికొందరు వాదిస్తున్నారు 1887లో, ఒరెగాన్ దీనిని అధికారిక ప్రభుత్వ సెలవుదినంగా చేసిన మొదటి యునైటెడ్ స్టేట్స్ రాష్ట్రం .1894 లో ఇది అధికారిక సమాఖ్య సెలవుదినంగా మారే సమయానికి , ముప్పై యూఎస్ రాష్ట్రాలు అధికారికంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాయి.అందువలన 1887 నాటికి ఉత్తర అమెరికాలో, కార్మిక దినోత్సవం ఒక స్థిరపడిన, అధికారిక సెలవుదినం కానీ సెప్టెంబర్‌లో,మే 1న కాదు. 1967లో బుకారెస్ట్‌లో మే 1న జరిగిన ర్యాలీరెండవ అంతర్జాతీయ సమావేశం నుండి వివిధ సోషలిస్ట్, కమ్యూనిస్ట్ అరాచకవాద సమూహాల ప్రదర్శనలకు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం కూడా కేంద్ర బిందువుగా ఉంది . చైనా , వియత్నాం , క్యూబా , లావోస్ , ఉత్తర కొరియా పూర్వ సోవియట్ యూనియన్ దేశాల వంటి కమ్యూనిస్ట్ దేశాలలో ఇది అత్యంత ముఖ్యమైన సెలవుదినాలలో ఒకటి. ఈ దేశాలలో వేడుకలు సాధారణంగా సైనిక హార్డ్‌వేర్ సైనికుల ప్రదర్శనలతో సహా విస్తృతమైన శ్రామిక శక్తి కవాతులను కలిగి ఉంటాయి. 1955లో, కాథలిక్ చర్చి మే 1ని " సెయింట్ జోసెఫ్ ది వర్కర్"కి అంకితం చేసింది. సెయింట్ జోసెఫ్ కార్మికులు మరియు చేతివృత్తుల వారికి పోషకుడు,ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు మే 1న కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటాయి.

సోషలిస్ట్ ప్రభుత్వాల క్రింద సోవియట్ యూనియన్ మరియు తూర్పు బ్లాక్

మాస్కోలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ ర్యాలీ, 1 మే 1960
సోవియట్ యూనియన్ వంటి తూర్పు బ్లాక్ దేశాలు మార్క్సిస్ట్-లెనినిస్ట్ ప్రభుత్వాల పాలనలో ఉన్న మధ్య మరియు తూర్పు ఐరోపాలోని చాలా దేశాలు ప్రతి పట్టణ నగరంలో అధికారిక కార్మికుల దినోత్సవ వేడుకలను నిర్వహించాయి, ఈ సమయంలో పార్టీ నాయకులు జనసమూహాన్ని పలకరించారు. కార్మికులు రాజకీయ నినాదాలతో కూడిన బ్యానర్‌లను మోసుకెళ్లారు మరియు అనేక కంపెనీలు తమ కంపెనీ కార్లను అలంకరించాయి. మే 1 అతిపెద్ద వేడుక సాధారణంగా ఒక నిర్దిష్ట సోషలిస్ట్ దేశ రాజధానిలో జరుగుతుంది,సాధారణగా సైనిక ప్రదర్శన పార్టీ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి హాజరు ఉంటుంది. శీతల యుద్ధ సమయంలో, అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సోవియట్ యూనియన్ రెడ్ స్క్వేర్‌లో పెద్ద సైనిక కవాతులకు సందర్భంగా మారింది క్రెమ్లిన్ అగ్ర నాయకులు , ముఖ్యంగా పొలిట్‌బ్యూరో,లెనిన్ సమాధి పైన హాజరయ్యారు,ఇది ఆ కాలానికి శాశ్వత చిహ్నంగా మారింది. పోలాండ్‌లో , 1982 నుండి, పార్టీ నాయకులు అధికారిక కవాతులకు నాయకత్వం వహించారు. హంగేరీలో, అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని అధికారికంగా కమ్యూనిస్ట్ పాలనలో జరుపుకుంటారు, ఇది ప్రభుత్వ సెలవుదినంగా ఉంది. సాంప్రదాయకంగా, నియమించబడిన "మే చెట్ల" చుట్టూ నృత్యం చేయడం ద్వారా ఈ రోజును గుర్తించారు. సోషలిస్ట్ దేశాలలోని కొన్ని కర్మాగారాలకు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం గౌరవార్థం పేరు పెట్టారు, పోలాండ్‌లోని వోడ్జిస్లావ్ స్లాస్కిలోని 1 మాజా బొగ్గు గని . తూర్పు జర్మనీలో , ఈ సెలవుదినాన్ని అధికారికంగా ఇంటర్నేషనల్ కాంప్-ఉండ్ ఫీయర్‌టాగ్ డెర్ వెర్క్టాటిజెన్ ఫర్ ఫ్రీడెన్ ఉండ్ సోజియాలిస్మస్ శాంతి,సోషలిజం కోసం కార్మికుల అంతర్జాతీయ పోరాట దినోత్సవం వేడుక" అని పిలుస్తారు,ఇతర తూర్పు బ్లాక్ దేశాలలో ఇలాంటి పేర్లుఉపయోగించబడ్డాయి.



# పర్యాటక పండుగలు

పండుగలంటే దసరా, దీపావళిలే కాదు.. పండుగలంటే చాలా పండుగలున్నాయి. సాంప్రదాయ పండుగలు కొన్ని సాంస్కృతిక పండుగలు ఇంకొన్ని, పర్యావరణ పండుగలు కొన్నయితే, సాహిత్య పండుగలు ఇంకొన్ని.. ఇలాగే పర్యాటక పండుగలు కూడా జరుగుతాయి. మనకు తెలియని ఆ పండుగలేంటో చూద్దామా..భారతదేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సాంస్కృతిక సంగీత పండుగలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని మతాలకు సంబంధించినవి అయితే ఇంకొన్ని కులాకు సంబంధించినవి. కొన్ని ప్రాంతాలకు సంబంధించినవి అయితే మరిన్ని వైవిధ్యాలకు సంబంధించినవి. అయితే ఈ ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందుకోసం విదేశాల నుంచి కూడా వస్తుంటారు. సీజన్లను బట్టి రంగురంగుల అలంకరణలు చేసుకొని ఆకర్షిస్తుంటాయి. ప్రయాణాలను వివరించాలంటే, విశ్లేషించాలంటే అవి చేసి ఉండాలి. ప్రయాణాలు చేసేవాళ్లు తమ జీవితాన్ని సునాయసంగా బతికేస్తారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మానవ జీవితంలో ప్రయాణమనేది అతి ఉత్తేరపరిచే అంశంగా కూడా పలువురు అభిప్రాయపడ్డారు.





**దుంగరి మేళ, మనాలి**

భూతల స్వర్గంగా పిలిచే మనాలిలో ఏడాది మొత్తం ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. అక్కడ నిత్యం పర్యాటకుల రద్దీతో పండుగ వాతావరణం కనిపిస్తూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా మనాలీలో జరిగే దుంగరి మేళలో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరుస్తాయి. మంచుకురుస్తుంటే కొండప్రాంతాల్లో ఉండే ప్రజలు అంతా ఏకమై జరిపే ఈ పండుగకు అతిథులు వేల సంఖ్యలో వస్తుంటారు. దుంగరి అడవిలో ఉండే హిడింబా అమ్మవారి జాతరకు పర్యాటకులు కిక్కిరిసిపోతారు.



**కొట్టియూర్ ఉత్సవం, కేరళ**

అందమైన అటవీప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే రోడ్ల పక్కల ఏనుగులు, జింకలు పరుగెడుతుంటాయి. దట్టమైన అడవిలో ఉండే ప్రశాంతమైన వాతావరణంలో ఒక్కసారిగా గుడిగంటలు మోగుతుంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతారు అక్కడికి వెళ్లిన వాళ్లు. బెంగళూరు, మైసూర్ నుంచి వెళ్లే సందర్శకులు ఎక్కువ కనిపిస్తారు. వైశాఖ మహోత్సవంగా పిలువబడే ఈ పండుగ మే నుంచి జూన్ మధ్య కాలం వరకు జరుగుతుంది. సమ్మర్ హాలీడేస్‌లో వెళ్లేవాళ్లు కొట్టియూర్ ఉత్సవాలకు వెళ్తే మరిచిపోలేని మధురానుభూతిని పొందుతారు.

**సమ్మర్ ఫెస్టివల్, ఊటి**

మంచు కొండల మధ్య జరిగే ఊటి సమ్మర్ ఫెస్టివల్ ఎవర్‌గ్రీన్ ప్రక ృతి పండుగ. విదేశీయులు, ఊటి చుట్టుపక్కల ఉండే అడవిబిడ్డలు ఈ పండుగలో ఎక్కువ పాల్గొంటారు. అడవుల్లో పండించిన పంటలను అక్కడ అమ్మకానికి ఉంచుతారు. ప్రక ృతి ఇచ్చే అరుదైన జాతి పండ్లు, కాయలు, మొక్కలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. మే నెల మొత్తం జరిగే ఈ సమ్మర్ ఫెస్టివల్‌లో రోజూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది.



**పోలో ఫెస్టివల్,లడఖ్**

ఇదొక క్రీడా ఉత్సవం. జూలై 11న ప్రారంభం అయి 17న ముగుస్తుంది. ఆరవ లడఖ్ పోలో ఫెస్టివల్‌లో ఈసారి గుర్రపు పందాలతో పాటు జానపద న ృత్య సంగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, ఆర్చరీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. చుట్టూ మంచు పర్వతాలు మధ్యలో ఉన్న చుసోత్ గ్రామంలో ఈ క్రీడా పండుగ జరుగనున్నది. మైనస్ డిగ్రీల చలిలో గుర్రాలు పరుగెడుతుంటాయి.





**సాగ దావ, సిక్కిం**


టిబెటియన్ క్యాలెండర్ ప్రకారం నాలుగో నెలలో జరిగే ఈ ప్రక ృతి ఉత్సవం ఘనంగా జరుగుతుంది. జూన్ 17న ప్రారంభం కానున్న సాగ దావ ఉత్సవాలను సర్వం సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. సాఖ్యముని పుట్టిన సందర్భంగా ఈ పండుగను జరుపుతారు. ఈ నెలలో మాంసం తినకుండా జంతువులను చంపకుండా నిష్ఠతో పవిత్రంగా ఉంటారు. కొందరు పావురాలను గాల్లోకి ఎగురవేసి శాంతిని కోరుతారు. ఈ నెలలో ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తే పాపాలన్నీ పోతాయని వారి నమ్మకం. మొక్కులు ఉన్నవారు రంగు రంగుల బట్టలతో తయారు చేసిన జెండాలను కడతారు.

**సమ్మర్ ఫెస్టివల్, షిమ్లా**

వేసవిలో విరామం కోరుకునే వాళ్లు షిమ్లాకు వెళ్లి తీరాలి. ఎండాకాలంలో అక్కడ జరిగే పలు ఉత్సవాలు దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులు ఇక్కడ సేదతీరుతారు. 19వ శతాబ్దం నాటి చర్చిలను చూసి ఇక్కడి ప్రక ృతిని ఆస్వాదిస్తారు. ముఖ్యంగా షిమ్లాలో సమ్మర్ ఫెస్టివల్‌లో ప్రదర్శించే ఆహారం ఇంకెక్కడా లభించదు. షిమ్లాలో ఉండే కట్టడాలు, ఎత్తైన కొండలు, జలపాతాలు, ఆలయాలను సందర్శించాలంటే ఒక్కరోజు చాలదు. కేవలం షిమ్లా కాకుండా చుట్టు పక్కల ఉండే దర్శనీయ ప్రాంతాలకు కూడా వెళ్లాల్సి ఉంటుంది.

## ప్రకృతిని వీక్షిసూ్తా..అనుభూతిని ఆస్వాదిస్తూ

రైలు ప్రయాణమంటే తొందరగా, సురక్షితంగా గమ్యానికి చేర్చే మార్గం ఒక్కటే కాదు. దూర ప్రయాణాలను దగ్గరే చేసే మార్గం అంతకన్నా కాదు. ప్రయాణం చేస్తూ ప్రక ృతిని వీక్షిస్తూ అనుభూతిని ఆస్వాదిస్తూ ఈ రైలు మార్గాల గురించి చదివేయండి. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా క్యాలెండర్లు మారుతున్నాయి. కన్నుమూసి తెరిచేలోపు గడిచిపోవాల్సినవి గడిచిపోయి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. మనం గడిపిన క్షణాలు గొప్పగా ఉండాలంటే ప్రయాణాలు చేయాలి. గొప్ప ప్రయాణాలు గొప్ప జ్ఞాపకాలను ఇస్తాయి. ప్రయాణాలను, ప్రకృతిని ఇష్టపడే వాళ్లు జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి రైలు ప్రయాణం చేయాలి. ప్రపంచంలో ఉన్న అత్యద్భుతమైన రైలు ప్రయాణాలివి..



**గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్**

జెర్మాట్, సెయింట్ మోరిట్జ్ ప్రాంతాలను కలుపుతూ స్విట్జర్లాండ్‌లో నిర్మించిన అత్యంత అందమైన రైలు వంతెన మార్గమిది. దీనికి గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. ఈ ద ృశ్యాన్ని చూడడం కంటే వెళ్లి అక్కడ ప్రయాణిస్తే బాగుంటుంది. ఈ దారి గుండా ప్రయాణిస్తే 91 సొరంగాలుంటాయి. 291 వంతెనలుంటాయి. గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ఈ వంతెన సముద్ర మట్టానికి 6706 ఫీట్ల ఎత్తు ఉంటుంది. ఆరు పిల్లర్లు కలిగిన ఈ వంతెన చూడగానే ఆకర్షిస్తుంది.



**ది హాన్**

ప్రపంచంలో ఎక్కడా చూడని ప్రక ృతి అందాలు ఈ ప్రయాణంలో చూడొచ్చు. ఆస్ట్రేలియాలోని ది హాన్ ట్రావెల్స్ నుంచి డార్విన్, ఆడిలైడ్ వరకు ప్రయాణించవచ్చు. ఇది సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరం ఉంటుంది. సారవంతమైన ఎర్రనేలల మీద కనుచూపు మేర ఉండే మైదానాలలో నుంచి ఈ ప్రయాణం సాగుతుంది.

**ఫస్ట్ ప్యాసేజ్**

పర్వాతారోహకులు ఎక్కువగా వెళ్లే మార్గమిది. ఫస్ట్ ప్యాసేజ్ ఆఫ్ వెస్ట్ అని ఈ మార్గాన్ని పిలుస్తారు. ఎత్తైన పర్వతాలు, చుట్టూ పొగమంచు, కనుచూపు మేర కనిపించే అందమైన ప్రక ృతి అందాల నెలవిది. సౌత్ బ్రిటిష్ కొలంబియా వాంకోవర్ మధ్య ఉన్న ఈ రైలు మార్గం అత్యంత సుందరమైన రైలు మార్గాలలో ఒకటి. నగరాలు, గ్రామాలతో సంబంధం లేకుండా దట్టమైన అడవుల మధ్య నుంచి రైలు వెళుతుంది. మధ్యలో కనిపించే సరస్సులు, చీకట్లో తారసపడే నగరాలు ఊహకు అందని అనుభవాన్నిస్తాయి.

**ట్రాన్స్- సైబీరియన్**


ప్రపంచంలోనే అతి పొడవైన రైలు మార్గాల్లో ఇది ఒకటి. రష్యా రాజధాని మాస్కో పశ్చిమాన ఉనన టెర్మినస్ వద్ద ప్రారంభమై, ట్రాన్స్ - సైబీరియరన్ ఉరల్ పర్వతాలపై నుంచి సైబీరియన్ అడవులను దాటుతూ వెళ్లాల్సి ప్రయాణమిది. ఇది రష్యా మొత్తం విస్తరించి ఉంటుంది. ప్రారంభమైన చోటు నుంచి గమ్యానికి చేరడానికి ఎనిమిది రోజులు పడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు అయిన బైకాల్ మీది నుంచి ఈ కూడా ప్రయాణం సాగుతుంది.



**ట్రాన్స్ ఆల్ఫైన్**

న్యూజీలాండ్‌లని సౌత్ ఐలాండ్స్, క్రైస్టర్చ్ నుంచి ట్రాన్స్ ఆల్ఫైన్‌ల వరకు వెళ్లే రైలు ప్రయాణం అరణ్యాల మీదుగా వెళ్తుంది. ఉష్ణమండలాలు, వర్షారణ్యాలనుకూడా చూడొచ్చు. స్కాట్లాండ్‌లోని అతిపెద్ద నగరమైన గ్లాస్గో పట్టణంలో ఉన్న రైలు మార్గం ప్రయాణీకులను ఆకట్టుకుంటుంది. మరిచిపోలేని మధురానుభూతుల్ని మిగుల్చుతుంది. హ్యారీపోర్టర్, పలు వెబ్‌సిరీస్‌లలో ఈ లొకేషన్లను ఎక్కువ చూపించారు. ఇక సౌతాఫ్రికాలోని నమీబియా సఫారీ రైలు ప్రయాణం గురించి వర్ణించలేము. రెండు వేల కిలోమీటర్లు దట్టమైన అడవుల్లో , చుట్టుపక్కల జట్టువులు, నీటి కొలనులతో దర్శనమిస్తుంది. నదులు, జలపాతాలను దాటుకుంటూ వెళ్లే ఈ ప్రయాణం బాగుంటుంది. ఇలాంటివి మొత్తం ప్రపంచవ్యాప్తంగా పదకొండు ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి ప్రయాణాలు చేసి ఆ అనుభూతిని పొందాలి.





ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..



# సిటాడెల్ ప్రీమియర్స్‌లో బిగ్ స్టార్స్.. సమంత స్పెషల్ లుక్!



స్టార్ హీరోయిన్ సమంత తాజాగా నటిస్తున్న వెబ్ సిరీస్ సిటాడెల్. ప్రియాంక చోప్రా రిచర్డ్ మాడాన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సిరీస్ అమెజాన్ సంస్థ గ్రాండ్ గా రూపొందిస్తోంది.అయితే సామ్ నటించి ఓ వెబ్ సిరీస్ ఏప్రిల్ 28వ తేదీన స్ట్రీమింగ్ కు రెడీ కాబోతుంది. రస్సో బ్రదర్స్ సృష్టించిన సైన్స్ ఫిక్షన్ డ్రామా సిటాడెల్ సిరీస్ ను తెలుగు తమిళ్ మలయాళ కన్నడ హిందీ భాషల్లో విడుదల కాబోతుంది.అయితే ఈ వెబ్ సిరీస్ ను ప్రమోట్ చేసేందుకు అందులోని నటీనటులు మేకర్స్ చాలా కష్టపడుతున్నారు. అయితే తాజాగా సిటాడెల్ ప్రీమియర్ షోలను లండన్ లో వేశారు. ఈషోకు ఇండియన్ వెర్షన్ నటీనటులుదర్శకులు హాజరయ్యారు. ముఖ్యంగా సమంత వరుణ్ ధావన్ రాజ్ డీకే లండన్ వెళ్లారు. ప్రియాంక చోప్రాతో కలిసి మరీ ఈ షోను చూశారు.అనంతరం లండన్ లో ఎంజాయ్ చేశారు. అంతా కలిసి ఫొటోలు దిగారు. రెస్టారెంట్ కి వెళ్లి నచ్చిన ఫుడ్ ను ఎంజాయ్ చేశారు. ఈ క్రమంలోనే సమంత ఆ ఫొటోలను షేర్ చేసింది. అందులో వరుణ్ ధావన్ తో కలిసి దిగిన కొన్ని ఫొటోలు ఉన్నాయి. అందులో వరుణ్ బ్లాక్ సీ-త్రూ-టీ-షర్ట్ మ్యాచింగ్ డెనిమ్ షూ జాకెట్ ధరించి అదిరిపోయాడు. సమంత స్టేట్ మెంట్ నెక్ పీస్ బ్లాక్ డ్రెస్సులో మరింత అందంగా ఉంది.అలాగే రాజ్ డీకేతో కలిసి కూడా వీరు ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. అందరూ బ్లాక్ అండ్ బ్లాక్ లో చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. సామ్ పోస్ట్ చేసిన ఈ ఫొటోలు కాసేపట్లోనే వైరల్ గా మారాయి. ముఖ్యంగా వరుణ్ సమంత ఫొటోలు అయితే అద్భుతంగా ఉన్నాయి. అందులో వారిద్దరూ చాలా క్యూట్ గా కనిపిస్తున్నారు. ఈ ఫొటోలకు నెటిజెన్లు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

రాజ్ - డీకే తెరకెక్కిస్తున్న 'సిటాడెల్' వెబ్ సిరీస్.. హాలీవుడ్ షో సిటాడెల్ కు రీమేక్ గా వస్తోంది. ఇందులో వరుణ్ ధావన్ సమంత స్పై ఏజెంట్లుగా కనిపించనున్నారు. సామ్ హెల్త్ బాలేకపోయినప్పిటీక షూటింగ్ లో పాల్గొంటుంది. రాజ్ డీకేతో కలిసి పని చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని సమంత ఇటీవలే వెల్లడించింది.

# పవర్ స్టార్ ఛాన్స్.. అమ్మడి దశ తిరిగినట్టే..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో ఛాన్స్ అంటే ఎవరికైనా సరే అదొక గొప్ప అవకాశం అన్నట్టే. అందులో ఒక అప్ కమింగ్ హీరోయిన్ కి అయితే అది లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. అలాంటి క్రేజీ ఆఫర్ అందుకుంది చెన్నై చిన్నది ప్రియాంక అరుల్ మోహన్.నాని గ్యాంగ్ లీడర్ తో తెలుగు ప్రేక్షకులను అలరించిన అమ్మడు శర్వానంద్ తో శ్రీకారం సినిమా కూడా చేసింది. రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వకపోవడంతో ఆమెను లైట్ తీసుకున్నారు. తెలుగులో ఒక మంచి ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న ప్రియాంక మోహన్ కి ఏకంగా పవర్ స్టార్ ఛాన్స్ అంటే అమ్మడి దశ మారినట్టే లెక్క.తమిళ్ లో శివ కార్తికేయన్ తో రెండు సినిమాలు చేసి హిట్ అందుకున్న ప్రియాంక సూర్య తో కూడా స్క్రీన్ షేర్ చేసుకుంది. సూర్య సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అక్కడ కూడా పెద్దగా అవకాశాలు రావట్లేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో ఒక సినిమా చేస్తున్న ప్రియాంక కు పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ ఛాన్స్ మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. పవన్ సినిమా చేశాక తెలుగులో అమ్మడికి స్టార్ క్రేజ్ రావడం పక్కా సో ఓజీ తర్వాత తెలుగులో కూడా అమ్మడు బిజీ అవుతుందని చెప్పొచ్చు.పవన్ సుజిత్ కాంబోలో వస్తున్న ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ మూవీ ఓజీ ప్రాజెక్ట్ పై ఇప్పటికే అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈమధ్య పవన్ అన్నీ రీమేక్ కథలు చేస్తుండటం వల్ల నిరుత్సాహంతో ఉన్న ఫ్యాన్స్ కి సుజిత్ ఓజీ మంచి ఎనర్జీ ఇస్తుంది. అంతేకాదు ఎనౌన్స్ మెంట్ దగ్గర నుంచి పోస్టర్స్ అన్నీ కూడా బీభత్సమైన హైప్ క్రియేట్ చేస్తున్నాయి. తప్పకుండా ఓజీ తో సుజిత్ పవర్ స్టార్ ని ఓ రేంజ్ లో చూపిస్తాడని అర్థమవుతుంది. స్వతహాగా పవర్ స్టార్ అభిమాని అయిన సుజిత్ ఆయన్ను ఎలా ఫ్యాన్స్ చూడాలని అనుకుంటున్నారో అలా చూపించాలని ఫిక్స్ అయ్యాడు.ఈ సినిమాలో కాస్టింగ్ విషయంలో కూడా జాగ్రత్త పడుతున్నారని తెలుస్తుంది. పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి బాలీవుడ్ యాక్టర్స్ ని కూడా ఈ సినిమాలో తీసుకుంటారట. పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న ఓజీ స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా నేషనల్ లెవెల్ ఆడియన్స్ టార్గెట్ తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ కి మాంచి కిక్ ఇస్తుంది.

# చెర్రీతో జత కట్టబోతున్న తారక్ హీరోయిన్..!



కబడ్డీ స్పోర్ట్స్ థీమ్తో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా త్వరలోనే ఓ పాన్ ఇండియా చిత్రం రాబోతుంది. ఉప్పెన సినిమాతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న డైరెక్టర్ సానా బుచ్చిబాబు ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. అలాగే లెజండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి మరో లేటెస్ట్ అప్ డేట్ వెలుగులోకి వచ్చింది.ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన ఎన్టీఆర్ 30 సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టబోతున్న అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటించబోతున్నారు. జాన్వీకి ఇది రెండో తెలుగు చిత్రం. అధికారికంగా ఈ విషయాన్ని చిత్రబృందం వెల్లడించక పోయినప్పటికీ త్వరలోనే ప్రకటిస్తారని సమాచారం. చెర్రీ పక్కన హీరోయిన్ గా ఈ సినిమా కోసం చాలా మంది పేర్లను పరిశీలించారట.కానీ వారెవరూ సెట్ కారని.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అయితే చాలా బాగుంటుందని భావించి ఆమె పేరును తెరపైకి తీసుకు వచ్చారట. అంతేకాదండోయ్ ఈ చిత్రంలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేయనున్నారట. జాన్వీ కపూర్ ఇందులోని చెర్రీ పాత్రకు లవర్ గా కనిపించబోతుందట. అలాగే రెండో హీరోయిన్ గా సీతారామం బ్యూటీ మృణాళిని ఠాకూర్ ను తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి కానీ నటీనటుల గురించి కానీ ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా.. జాన్వీ కపూర్ కూడా 'శ్రీమంతుడు'తో పేరు తెచ్చుకున్న కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ 30వ సినిమా కోసం పని చేస్తోంది. ఈ సినిమా కోసం ఆమె ఏకంగా 5 కోట్ల రూపాయల రెమ్యునరేషన్ తీసుకుంటోందట. అదే బాలీవుడ్ చిత్రాలకు అయితే 3.5 కోట్లు తీసుకుంటుందట.మరి చెర్రీ సరసన నటించేందుకు ఎంత మేర పారితోషికం తీసుకోనుందో ఈ హాట్ బ్యూటీ. ఏది ఏమైనా రామ్ చరణ్ పక్కన జాన్వీ కపూర్ చాలా బాగుంటుందని చాలా మంది చెబుతున్నారు. మరి చూడాలి ఈమె నిజంగానే చెర్రీతో స్క్రీన్ పంచుకోబోతుందా పంచుకుంటే ఏ రేంజ్ లో అలరిస్తుందనేది.

# దివంగత స్టార్ సినిమా థియేటర్ రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న నటుడు ఇర్ఫాన్ ఖాన్. ఏ పాత్రలో నటించినా కూడా విభిన్నంగా కనిపిస్తూ ప్రేక్షకులను అలరించడం ఆయనకు తెలిసిన విషయం. ఎన్నో చరిత్రలో నిలిచి పోయే పాత్రల్లో నటించి ప్రేక్షకుల హృదయాల్లో నిలిచి పోయిన ఇర్ఫాన్ ఖాన్ చనిపోయిన మూడేళ్ల తర్వాత వార్తల్లో నిలిచాడు.చనిపోయిన ఇర్ఫాన్ ఖాన్ నటించిన ది సాంగ్ ఆఫ్ స్కార్పియన్స్ సినిమాను థియేటర్ రిలీజ్ కు సిద్ధం చేశారు. ఈ సినిమాను విడుదల చేయాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల వాయిదాల మీద వాయిదాలు వేస్తూ రావాల్సి వచ్చింది. ఇంతలో ఆయన మరణం వల్ల ఇన్నాళ్లు వాయిదా పడింది.

ఎట్టకేలకు ది సాంగ్ ఆఫ్ స్కార్పియన్స్ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాకు అనూప్ సింగ్ దర్శకత్వం వహించగా పనోరమా స్టూడియోస్ మరియు 70 ఎంఎం టాకీస్ బ్యానర్ లు సంయుక్తంగా విడుదల చేయబోతున్నాయి. బీట్రైస్ తిరియట్ సంగీతాన్ని అందించారు.ఇర్ఫాన్ ఖాన్ చనిపోయి మూడు సంవత్సరాలు కాబోతున్నా కూడా ఆయన జ్ఞాపకాలు అలాగే ఉన్నాయి. ఆయన అంటే అభిమానం ఉన్న వారు చాలా మందే ఉన్నారు. ఆయన చివరి సినిమా అవ్వడం వల్ల ఆడియన్స్ పెద్ద ఎత్తున థియేటర్ ద్వారా చూసేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# సౌత్‌పై మంట పుట్టించే వ్యాఖ్యలు చేసిన తాప్సీ

టాలీవుడ్ లో ఝుమ్మంది నాదం సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన పంజాబీ ముద్దుగుమ్మ తాప్సి. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే గ్లామర్ క్వీన్ గా మారిపోయి తరువాత ఎక్కువగా అదే తరహా పాత్రలకి పరిమితం అయిపోయింది. ఆమెకి టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ ఇమేజ్ వచ్చింది. స్టార్ హీరోలకి జోడీ కట్టే ఛాన్స్ లు సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో నటిగా తనని తాను ప్రూవ్ చేసుకునే పాత్రలు పెద్దగా రాలేదని చెప్పాలి. పింక్ మూవీతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టిన తాప్సికి ఆ మూవీ సూపర్ సక్సెస్ అందించింది. తరువాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా ఫిమేల్ సెంట్రిక్ కథలతో సినిమాలు చేస్తూ నటిగా దూసుకుపోతోంది. ఫిమేల్ ఒరియాంటెడ్ సినిమాలకి తాప్సి కేరాఫ్ అడ్రెస్ గా మారిపోయింది.

అయితే ఈ మధ్యకాలంలో ఆమె నుంచి వచ్చిన ఏ మూవీ కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. మిథాలీరాజ్ బయోపిక్ కూడా డిజాస్టర్ అయ్యింది. అలాగే రష్మి రాకెట్ మూవీ కూడా ఫ్లాప్ అయ్యింది. ప్రస్తుతం ఈ బ్యూటీ హిందీలో షారుఖ్ ఖాన్ కి జోడీగా ఒక సినిమాలో నటిస్తోంది. గతంలో సౌత్ లో హీరోయిన్స్ కి కేవలం గ్లామర్ రోల్స్ కోసం మాత్రమే ఉపయోగించుకుంటారు అని కామెంట్స్ చేసిన తాప్సి మరో సారి అలాంటి వ్యాఖ్యలు చేయడం విశేషం. నటిగా తనని తాను నిరూపించుకునే పాత్ర సౌత్ లో ఒక్కటి కూడా రాలేదని తాప్సి వ్యాఖ్యలు చేసింది. స్టార్ డమ్ వచ్చిన నటిగా తనకి సంతృప్తి దొరకలేదని పేర్కొంది.

తాప్సి చేసిన వ్యాఖ్యలని కొంత మంది నెటిజన్లు తప్పు పడుతున్నారు. స్టార్ డమ్ వచ్చింది కాబట్టి బాలీవుడ్ పిలిచి అవకాశం ఇచ్చింది. లేదంటే నువ్వెవరో కూడా ఎవరికితెలిసేది కాదు అంటూ విమర్శలు చేస్తున్నారు. కొంతమంది తాప్సి వ్యాఖ్యలకి మద్దతు ఇస్తున్నారు. ఒక నటికి సంతృప్తి లభించేది వెండితెరపై తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్ కి ప్రశంసలు వచ్చినపుడే. అదే విషయాన్ని తాప్సి ప్రస్తావించారు అంటూ మద్దతు ఇస్తున్నారు.